
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం । 20 । మే । 2024 । పేజీలు : 8



## శ్రీ భద్రకాళి అమ్మ వారికి శరభ వాహన సేవ

అంగ రంగ వైభవంగా శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు



2 లో

నిధుల్లేక పంచాయతీల్లో పేరుకుపోతున్న సమస్యలు

ఆందోళనలో పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు




# గ్రామ పంచాయతీలను నడిపేదెట్లా?

వెంకటాపురం నూగూరు, మే 12 మెజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపురం మండలం లో 18 గ్రామపంచాయతీలు నిధుల సమస్యతో కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా చిన్న గ్రామ పంచాయతీల ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి కూడా డబ్బుల్లేని దుస్థితి. పంచాయతీ భవనాల కరెంటు బిల్లులు కట్టడానికి కూడా నిధుల్లేవని పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒత్తిడికి లోనవుతున్నారు. రెండేళ్లుగా రాష్ట్ర ఆర్థిక సంఘం(ఎస్ఎఫ్సీ) నిధులను సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో గ్రామ పంచాయతీల్లో తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఎస్ఎఫ్సీ కింద నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. 2022 ఆగస్టు వరకు పంచాయతీల ఖాతాల్లో నిధులు జమచేసిన రాష్ట్ర సర్కారు.. ఆ తర్వాత పెండింగ్ పెడుతూ వస్తోంది. దీంతో, మొత్తంగా గ్రామపంచాయతీలకు ఎస్ఎఫ్సీ నిధులు రావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. జనాభా ప్రాతిపదికన పంచాయతీలకు రావాల్సిన నిధులు రాకపోవడం, ఇతర ఆదాయ వనరుల్లేక పోవడంతో గ్రామాల్లో కనీస సమస్యలను కూడా పరిష్కరించే పరిస్థితి లేకుండా పోయిందని సంబంధిత అధికారులు చెబుతున్నాయి.

పాలకవర్గాల ఎన్నిక తర్వాతే నిధులు... పంచాయతీలకు

మిగతా 2లో..



2 లో

## రాబోయేది బిజేపి ప్రభుత్వమే

అంబేద్కర్‌కు భారత రత్న ఇవ్వని

కాంగ్రెస్ రిజర్వేషన్లు మారుస్తామని దుష్ప్రచారం చేస్తుంది

నా బలం, బలగం నా కార్యకర్తలే... వాళ్లే గెలి పిస్తారు

బిజేపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

## వరంగల్ సిపి చిత్రపటానికి క్షీరాభిషేకం




8 లో



7 లో

## పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనుటకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

## రాబోయేది బిజేపి ప్రభుత్వమే

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 19, మేజర్ న్యూస్: రాబోయేది బిజేపి ప్రభుత్వమేనని వరంగల్, నల్గొండ , ఖమ్మం పట్టభద్రుల బిజేపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లోప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో బిజేపి ఎమ్మెల్సీ అ భ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజ్జుల ప్రేమేంద ర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ఉద్యోగాలు ఇస్తామని చెప్పలే దని ఉపా ధి కల్పిస్తామని చెప్పారని తెలిపారు. విభజన చట్టంలోని హామీలను మోడి నెరవేర్చారని భారత దేశం ఐదవ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందిందనిపేర్కొన్నారు. ఎన్నికల తరువాత రాజకీయ పున ర్వ్యవస్థీకరణ జరగనుందని పేర్కొన్నారు. అంబేద్కర్‌కు భారత రత్న ఇవ్వని కాంగ్రెస్ రిజర్వేషన్లు మారుస్తామని దుష్ప్రచారం చేస్తుంద ని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి కాంగ్రెస్ వాళ్లే సపోర్ట్ చేయరనిజాయింట్ కిల్లర్స్‌కు గ్రాడ్యుయేట్లు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. నా బలం, బలగంనా కార్యకర్తలని వాళ్లే గెలిపిస్తారని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, జర్నలిస్టు సంఘాల నాయకులు బొక్క దయాసాగర్, గడ్డం రాజిరెడ్డి వివిధ పత్రికలు, ఛానళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలను నడిపేదెట్లా?

మొదటి పేజీ తరువాయి..

సక్రమంగా నిధులు విడుదల చేయకపోయినా పాలకవర్గాలు ఉన్నపుడు సర్పం చులు ఏదో విధంగా డబ్బులు సర్దుబాటుచేసి పనులు ఆగకుండా చూసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సర్పంచుల పదవీకాలం పూర్తికావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 2 నుంచి పంచాయతీల్లో ప్రత్యేక పాలన ప్రారభమైంది. కొన్ని చోట్ల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పనులు నిలిచిపోకుండా ఉండేం దుకు డబ్బులు సర్దుబాటు చేసినప్పటికీ.. నెలల తరబడి పంచాయతీలను ఎలా నిర్వహించాలన్న దానిపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు కూడా ప్రత్యేక అధికారుల పాలనలో రావని, మళ్లీ పంచాయతీల పాలకవర్గాలను ఎన్నుకొన్న తర్వాతే కేంద్రం నిధులు వస్తాయని పంచాయతీరాజ్ శాఖకు చెందిన అధికారులు తెలిపారు. గతంలో ఎస్ఎఫ్‌సీ నిధులు రాకున్నా.. కేంద్రం ఇచ్చే నిధుల ద్వారా పాలకవర్గాలు గ్రామ పంచాయతీలను నెట్టుకువచ్చాయి. ఇప్పుడు రాష్ట్రం, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఏవీ రాకపోవడంతో ఆదాయ వనరుల్లేని గ్రామాల పరిస్థితి దయనీయంగా మారింది.

### వేతనాల కోసం కార్మికుల ఒత్తిడి

గ్రామ పంచాయతీల్లో నిధుల్లేక చాలా చోట్ల సిబ్బందికి వేతనాలు చెల్లించడం లేదు. ఫలితంగా కార్మికులు పనులు చేయడం లేదు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో ప్రతి 500 మంది జనాభాకు ఒక మల్టీపర్పస్ కార్మికుడిని నియమించే అవకాశం కల్పించింది. వీరు విద్యుత్ లైట్లు, పారిశుద్ధ్యం, మురుగు కాల్వల్లో పూడిక తొలగింపు, చెత్త ట్రాక్టర్ నడిపించడం, మంచినీటి సరఫరా వంటి పనులు చేయాల్సి ఉంటుంది. వీరికి మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. ఇక, మేజర్ పంచాయతీల్లో అవసరమైనంత సంఖ్యలో పారిశుద్ధ్య సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పనులు నిలిచిపోకుండా ఉండేందుకు ప్రత్యేకంగా కూలీలను నియమించుకుంటే.. వారికి డబ్బులు చెల్లించడం కష్టంగా ఉంటోందని, ఇప్పటికే బకాయి వేతనాల కోసం కార్మికులు తమపై ఒత్తిడి తెస్తున్నారని ప్రత్యేకాధికారులు చెబుతున్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మ వారికి శరభ వాహన సేవ



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 19, మేజర్ న్యూస్ : శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం అమ్మ వారికి ఉదయం శరభ వాహన సేవ సాయంకాలం పుష్పరత సేవ పై అమ్మ వారి ని ఊరేగించారు. భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆదివారం నాటికి పదవ రోజుకు చేరుకున్నాయి.

ఉదయం 4 గంటలకు అమ్మవారికి నిత్యాహనికం నిర్వహించి చతుస్థానార్చన జరిపన తరువాత ఉదయం అమ్మవారికి శరభ వాహన సేవ సాయంకాలం పుష్పరత సేవపై అమ్మ వారిని ఊరేగించారు బ్రహ్మో త్సవాలలో ఆదివారం ఉభయ దాతలుగా తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం, వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వ కర్మ సంఘం వారు వ్యవహరించారు . భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు , ప్రసాదములు సక్రమంగా అందేలా ఆలయ ఈవో శేషు భారతి పర్యవేక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ లాలుకోట వెంకటాచారి, బ్రహ్మ శ్రీ చొల్లేటి కృష్ణమాచారి పద్మ శ్రీ అవార్డు గ్రహీత జాతీయ గ్రంథా లయోధ్యమ నేత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యులు, తెలంగాణతొలి శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు.





# తీన్మార్ మల్లన్న కోసం యువత కదలి రావాలి

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోట నగేష్

కన్నాయిగూడెం, మే19(మేజర్ న్యూస్ సూర్య): ఆదివారం రోజున కన్నాయి గూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ – ఖమ్మం – నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని చదువుకున్న యువతను బోట నగేష్ కోరారు. ఈ సందర్భముగా మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్ మాట్లాడుతూ గత పదేండ్ల పాల నలో దొరల అహంకారం, అక్రమాల్లో తెలంగాణ రాష్టం,తెలంగాణ యువత భవిష్యత్తు నిర్వీర్యం అయిందని, యావత్తు తెలంగాణ ప్రజలు కోరుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇస్తే బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆస్తులను కొల్లగొట్టి, విద్యా, ఉద్యోగాలు లేకుండా యువతను మోసం






చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఐదు నెలల్లో కాంట్రాక్టు ఉద్యో గులను శాశ్వత పద్ధతిలో ఎంపిక చేసిందని , మెగా డీఎస్సీ వేసిందని, ములుగులో వైద్య కళాశాల ప్రారంభం చేసి, వైద్య కళాశాల యందు అలాగే ఆరోగ్య శాఖా యందు కూడా ఉద్యోగ భర్తీ చేపట్టిందని అన్నారు. తీన్మార్ మల్లన్న కూడా ప్రశ్నించే గొంతుక అని, గత ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతి ని ఎప్పటికప్పుడు ప్రశ్నించి ఎంతో మంది అభిమానులను సంపాదిం చుకున్నారు అని, ప్రజల కష్టాలను, నష్టాలను అంచనా వేసిన వ్యక్తి కనుక ప్రతి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న అని అన్నారు.ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల్ యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గాందర్ల నర్సింగారావు, మండల యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్,బుట్టాయిగూడెం గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు జనగాం వసంతరావు,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జనగాం సందీప్, జాడి హరీష్,జాడి రాజు, సుమన్,జాడి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నపాటి వర్షానికి చిత్తవుతున్న కురవి రన్నింగ్ ట్రాక్




-మరమత్తుకు నోచుకోక పోవడంతో

-పనులు చేపడుతున్న స్థానిక క్రీడాకారులు

- ఎంతోమందికి భవిష్యత్తునిచ్చిన రన్నింగ్ ట్రాక్ పై నిర్లక్ష్యం

-ఆవేదన వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు, వాకర్స్

-పట్టించుకోని అధికారులు

కురవి, మే 19, మేజర్ న్యూస్ (సూర్య): ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టిన రన్నింగ్ ట్రాక్ హై స్కూల్ బిల్డింగ్ కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యం మూలంగా చిన్నపాటి వర్షానికి చిత్తడవుతున్నది.. డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ సహకారంతో కురవి జెడ్పీఎస్ఎస్ హైస్కూల్ పరిధిలోని 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్ ను గతంలో ఏర్పాటు చేశారు. గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో హై స్కూల్, ప్రాథమిక పాఠశాల భవనాలు మంజూరు కావడంతో కాంట్రాక్టర్లు భవన నిర్మాణ సమయంలో ఇష్టానుసారంగా పనులు చేపట్టి గ్రౌండ్ యొక్క రన్నింగ్ ట్రాక్ను డ్యామేజ్ చేసేశారు. దీంతో చిన్నపాటి వర్షానికి గ్రౌండ్ రన్నింగ్ ట్రాక్ కొట్టుకుపోతున్నది. ఈ రన్నింగ్ ట్రాక్ నేలపై నడిచి ఇప్పటికే ఆర్మీలో 70 మంది, కానిస్టేబుల్ గా 20 మంది ఉద్యోగాలు, స్పోరట్స్ అకాడమీలో 70 మంది సీట్లు పొందారు. ఎంతోమంది విద్యార్థులకు స్పోరట్స్ అకాడమీలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు మెడల్స్ ను సాధించి పెట్టాయి. ఇంతటి చరిత్ర కలిగిన ఈ ట్రాక్ పట్ల అధికారులు అలసత్వం సమంజసం కాదని వాకర్స్ స్థానిక క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రౌండ్ యొక్క మరమత్తుపనులను చేపట్టాలని కోరుతున్నారు. కాగా ఈ విషయంపై ఆర్మీ కల్యాన్ శ్రీనివాసరావు సహకారంతో ఏర్పాటైన ది సోల్జర్స్ డిఫెన్స్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు, కోచ్ కరణం సింధు వర్మ స్పందించి స్థానిక క్రీడాకారుల సహకారంతో గ్రౌండ్ యొక్క మరమత్తు పనులు చేపట్టారు. వర్షపు నీరు రన్నింగ్ ట్రాక్ లోకి రాకుండా కాలువ తీయించి వర్షపు నీటిని సైడ్ మళ్ళించారు. కురవి హై స్కూల్ గ్రౌండ్ ను పరిరక్షించడానికి కోచ్ సింధు వర్మ చేస్తున్న సేవా కార్యక్రమాలను వాకర్, స్థానిక క్రీడాకారులు, గ్రామస్తులు, పలువురు అభినందించారు



## సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన మహానుభావుడు సుందరయ్య

### సిపిఎం మండల కార్యదర్శి తిలక్

నెల్లికుదురు మే 19 మేజర్ న్యూస్(సూర్య)సాయుధ పోరాటానికినాయకత్వం వహించిఅణగారిన వర్గాలకుకోసం పోరాడిన మహానుబావుడుపుచ్చలపల్లి సుందరయ్య అనిసిపిఎం మండల కార్యదర్శిపెరుమాండ్లతిలక్ బాబుఅన్నారు.ఆదివారం మండల కేంద్రంలోనివిశ్రాంతి భవనంలోపుచ్చలపల్లి సుందరయ్య39వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి సభ జరుపుకున్నారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూదక్షిణ భారతదేశం మ్యూనిస్టు ఉద్యమ నిర్మాతనెల్లూరు జిల్లా అలగానిపాడు లో పుట్టినఅణగారిన ప్రజల కోసంఅనేక సేవలుచేసి చిన్న వయసులోనే జేలు జీవితం గడిపి ప్రజా సేవలో ఉండిగొప్ప పార్లమెంటేరియన్ గాపేరుపొంది,విశాలాంధ్రలో ప్రజారాజ్యం,రాసి,వీర తెలంగాణసాయుధ పోరాటానికి నాయకత్వం. వహించిన గొప్ప మహానుభావుడు,పీడిత ప్రజల అనగారిన వర్గాల ప్రయోజనాల కోసం మార్క్సిజమే సరైనది నమ్మి. ఉన్నత ఆశయాల కోసం నిరంతరం శ్రమించిన శ్రమజీవుల పక్షపాతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య. అని అన్నారు.ఈ కార్యక్రమంలో బాణాల యాకన్న,ఐలు గణేష్,బాబు గౌడ్, గుగులోత్ శ్రీనివాస్,వెంకన్న మోహన్,శోభన్,చాంప్ల తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గీసుగొండ మే19 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ 2007-08 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు శివపురం వీరభద్ర శర్మ, వేముల సాంబయ్య, ముత్తినేని జయలక్ష్మి, ఐత శ్రీదేవి, కర్ణకంటి రాంమూర్తి లను విద్యార్థులు గౌరవ మర్యాదలతో సత్కరించారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్వ విద్యార్థులు పాఠశాలలో అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఇకపై నుంచి తమ బ్యాచ్ పూర్వ విద్యార్థుల్లో శుభాశుభ కార్యక్రమాల్లో పాల్గొంటామని, ఎవరికైనా అనుకోని ఆపదలు వచ్చినప్పుడు సంఘటితమై ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈకార్యక్రమంలో కోల ప్రదీప్, కర్ణకంటి హరీష్, దౌడు ప్రశాంత్, ఇమ్రాన్ పాషా,తాటికొండ సరిత, తాబేటి సౌమ్య, యంబాడి రాజు కుమార్, కల్పన,కాతమండి భరత్,పీసాల రాజు కుమార్ తదితర 61మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్ట్ గాంధీ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి




కురవి మే 19, మేజర్ న్యూస్ (సూర్య): దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకుని సిపిఎం కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య, మండల కార్యదర్శి మల్లెడి కోటయ్య, నల్లపు సుధాకర్, కట్ల కృష్ణయ్య ,ఎస్.కె. మల్సూర్, మాలోత్ కిషన్ గందసిరి శ్రీనివాస్, జ్యోతి బస్ తదితరులు పాల్గొన్నారు.

## గోసంగి కుల సంఘం అధ్యక్షుడిగా మునిగడుప కేదారీ



వేలేరు మే 19 సూర్య న్యూస్: మండలకేంద్రంలో గోసంగి కులసంఘం కమిటీని ఆదివారం కులంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడుగా మునిగడుపా కేదారి ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఉపఅధ్యక్షుడు మూడపు నరేష్ , ప్రధాన కార్యదర్శి జూల భద్రయ్య , కోశాధికారి గద్దల పూర్ణచందర్ సంయుక్త కార్యదర్శి మునిగడుప సంపత్ (సది ) తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు ఈసందర్భంగా కేదారి మాట్లాడుతూ కుల కట్టుబాట్లకు ,సాంప్రదాయాలకు అనుకూలంగా ఉంటూ గోసంగి కుల అభివృద్ధికోసం కృషి చేస్తా నని తెలిపారు ఈకార్యక్రమంలో కులసంఘస్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్,ఖమ్మం,నల్గొండ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

### మహబుబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్



కోత్తగూడ, మే, 19 (మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు. కొత్త గూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి,చేయాలని మహ బూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నను పట్టభద్రులంతా అండగా నిలవాలని కోరారు. అసెంబ్లీ లోక్ సభ ఎన్నికల్లో కార్యకర్తలు ఎలాగైతే పనిచేశారు అదేవిధంగా తీన్మార్ మల్లన్న విజయం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ నెల 27 న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పై అనుసరించాల్సిన విహాలపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయన దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజల కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టే తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో ఎమ్మెల్సీగా,గెలిపించుకోవాలనిఆయన కోరారు.

# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అజ్ఞాత దళ నాయకుల అరెస్టును ఖండించండి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు బుర్క వెంకటయ్య**




కొత్తగూడ, మే, 19 (మేజర్ న్యూస్ ( సూర్య): సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ అజ్ఞాత దళనాయకులు కామ్రేడ్ ఏ రాజన్న, దేవి రెడ్డి సిద్ధబోయిన జీవన్ లతోపాటు మరో నలుగురు కామ్రేడ్స్ ను వరంగల్ పోలీసులు అరెస్టు చేశారని,వారికి ఎటువంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్ బూర్కా వెంకటన్న కోరడం జరిగింది. ఈ అరెస్టును ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ నాయకులు యాదగిరి యుగంధర్, మంగన్న, నారాయణరెడ్డి, వెంకన్నలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, వజ్జ సారయ్య**



కొత్తగూడ, మే 19 (మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలకు సంబంధిత ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ఈ నెల మే 27 న జరుగు పట్టభద్రుల ఎన్నికల సందర్భగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క. కాంగ్రెస్ పార్టీ ములుగు అసెంబ్లీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ వారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చల్ల నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సుంకరబోయిన మొగలి కొత్తగూడ బ్లాక్ అద్యక్షులుబానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిబిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. కాడబోయిన జంపయ్య వైస్ ఎంపీపీ . మల్లెల రణదీర్ యూత్ గౌరవాధ్యక్షులు. నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి. గొంది రాజు మండల యూత్ ప్రధాన కార్యదర్శి. చారి ఎన్రోలర్. చొప్పరి కుమార్ స్వామి. మల్లెల లక్ష్మణ్. సిద్దబోయిన భద్రయ్య. సోలా వెంకన్న. బానోత్ దేవేందర్, సంగి సంపత్ , తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక స్థాయి సమావేశం




పెద్ద వంగర 19సూర్య మేజర్ న్యూస్: ఈ నెల 22-05-2024 వ తేదిన తొర్రూర్ లో జరిగే పట్టభద్రుల బహిరంగ సభ కార్యక్రమం విజయవంతం చేయండి మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నరాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ఈ ఉప ఎన్నికలో నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒక బ్లాక్ మెయిలర్ అతన్ని పట్టభద్రులు ఎవరు నమ్మే పరిస్థితి లో లేరు కావున మన పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలుపించాలి అని మాట్లాడారు ఈ కార్యక్రమం లో వివిధ మండలాల నుండి మండల ఆఖిల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పట్టభద్రులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



# నేటి పట్టభద్రుల ఎమ్మెల్సీ సమావేశానికి కదలిరండి

**కాంగ్రెస్ మండల నాయకులు తాటికొండ నరేందర్**



గీసుగొండ మే19 మేజర్ న్యూస్ (సూర్య) నేడు పరకాల పట్టణకేంద్రంలోని లలిత కన్వెన్షన్ బంకెట్ హాల్ లో జరగనున్న కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ వొడితల ప్రణవ్ హాజరవుతారని,పట్టభద్రులు, జిల్లాస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,మండల,పట్టణ డివిజన్ పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు,జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్, సమన్వయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని విజవంతం చేయాలని గీసుగొండ కాంగ్రెస్ మండల నాయకులు తాటికొండ నరేందర్ పిలుపునిచ్చారు.

# పోలీసులు అరెస్టు చేసిన అజ్ఞాత దళ నాయకులను వెంటనే కోర్టులో హాజరు పరచాలి




కేసముద్రం,మే 19,మేజర్ న్యూస్ (సూర్య): సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకులు కామ్రేడ్స్ ఎ.రాజన్న, దేవిరెడ్డి, జీవన్ తోపాటు మరో నలుగురు కామ్రేడ్స్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు.అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గౌని ఐలయ్య మాట్లాడుతూ..సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకులు కామ్రేడ్ రాజన్న, దేవిరెడ్డి, జీవన్ తోపాటు మరొకరిని వరంగల్ పోలీసులు ఆరెపల్లి సమీపంలో అరెస్టు చేశారని,వారికి ఎటువంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం మాజీ సీఎం కేసీఆర్ అడుగు జాడల్లోనే నడుస్తున్నదని, గతంలో తాడువాయి లాంటి కుట్ర కేసులు ప్రజాసంఘాల నాయకులపై ఉపరాజ ద్రోహం కేసులు కేసీఆర్ ప్రభుత్వం బనాయించిందని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూసపల్లి కుట్రకేసును బనాయించ డంతోపాటు విప్లవ, ప్రజాసంఘాల కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తూ నిర్బంధం కొనసాగిస్తున్నదని ఆరోపించారు.దేవిరెడ్డి తదితరులను అరెస్టు చేసి 24 గంటలకు సమయం కావస్తున్నా వారిని అరెస్టు చేసిన విషయం ప్రకటించడం లేదని అన్నారు.వారి ప్రాణానికి ఎలాంటి హాని తలపెట్టకుండా చట్ట ప్రకారం వారిని వెంటనే కోర్టు ముందు హాజరు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ కేసముద్రము, తొర్రూర్ సబ్ డివిజన్ నాయకులు కొట్టం అంజయ్య, బట్టు నాగేశ్వరరావు,మహ్మద్ మాదార్, బట్టమేకల రాజు, బెజ్జంకి బ్రహ్మచారి, మునిగంటి సుధాకర్,బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడా ఆదివాసి సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ నియమించాలి

**1976లో లంబాడీలను ఎస్టీ జాబితాలో కలిపి ఆదివాసులకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ**

**లంబాడీల ను ఎస్టీ జాబితా నుంచి తొలగించి న్యాయం చేయవలసింది కూడా కాంగ్రెస్ పార్టీనే**

**ఏజెన్సీ డి ఎస్సి ఏర్పాటులో ప్రభుత్వం విఫలం అయింది**

**దీర్ఘ కాలిక పోరాటాల వైపు ప్రయాణం చేస్తాం తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా,అరుణ్ కుమార్**




కొత్త గూడ, మే, 19, (మేజర్ న్యూస్ (సూర్య): కొత్తగూడ మండల కేంద్రంలో మహబూబ బాద్ ఎంపీ అభ్యర్థి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా, మైపతి.అరుణ్ కుమార్ గారు గోదావరి పరీవాహక ప్రాంత ఆదివాసీల ఆత్మీయ కలయిక లో బాగంగా పాకాల కోత్తగూడ మండల కేంద్రం లో పర్యటించారు.అనంతరం పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల అంకం ముగిసిందని ప్రధాన రాజకీయ పార్టీలు ఏవి కూడా ఆదివాసీల పక్షాన నిలువని క్రమంలో ఆదివాసీల ఆత్మగౌరవం కోసం హక్కుల కోసం లంబాడీలకు వ్యతిరేకంగా మా సమాజం నీ లంబాడీల కి వ్యతిరేకంగా రాజకీయ పార్టీ లకు బుద్ధి వచ్చే లాగ ఓట్లను వేయటం లో విజయ వంతం అయ్యాం అని నైతికంగా అధివాసీలము ఈ ఎన్నికల్లో మా సత్తా చూపి గెలిచాం అని అన్నారు.ఎన్ని కలను కూడా లంబాడీలు ఎస్టీ లు కాదనే ఉద్యమ కేంద్రం గా మలచటం లో విజయ వంతం అయ్యాం అని అన్నారు,లంబాడీల వలన ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని అస్తిత్వమే ప్రమాదం లో పడింది అని అన్నారు, లంబాడీల ను 1976 లో ఎస్టీ జాబితా లో చేర్చి ఆదివాసీలకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసింది అని నేడు ఆ తప్పు నీ సరిదిద్ది ఆదివాసీలకు న్యాయం చేయవలసింది కూడా కాంగ్రెస్ పార్టీ పైన ఉంది అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే లంబాడీల తో రిజర్వేషన్ లలో ఆదివాసీలకు జరిగే అన్యాయం పట్ల రిటైర్డు జడ్జి, రిటైర్డు ఐఎఎస్,రిటైర్డు అంత్రో పోలాజీ ప్రొపెసర్ లతో కమిటీ చేసి ఆదివాసీలకు,48సంవత్సరాలుగా జరిగే దోపిడీ నీ బయటికి తీసి ఆదివాసీలకు న్యాయం జరిగేలా చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ వేసిన ఆదివాసి నిరుద్యోగులకు ఉపయోగం లేదు అని మెగా డీఎస్సీ లో ఏజెన్సీ డి ఎస్సి ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు, వెంటనే ఏజెన్సీ డి ఎస్సి ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేసారు.పోడు భూములకు పట్టాలు అందించాలని కోరారు, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలలో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని 29 శాఖల జీఓ లను చట్టం చేసేలా కృషి చేయాలి అన్నారు.నాటి బి ఆర్ ఎస్ విధానాలే నేడు కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్నారు అని అన్నారు. ఆదివాసీల సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే హైద్రాబాద్ స్థాయి లో మా ఉద్యమం విస్తరణ చేస్తాం అని ఆదివాసీల అస్తిత్వం కోసం మా పోరాటాలు నిత్యం కొనసాగుతాయి అని అన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి,భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సనప.కోటేశ్వరావు సిద్దబోయినా ఉపేందర్ లు పాల్గొన్నారు.






# రైతులు ఎవరు అధైర్య పడవద్దు

**తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**రైతులు ఆందోళన చెందవద్దు**

**చివరి గింజ వరకు కొనే బాధ్యత ప్రభుత్వానిదే**

**రైతులను రైస్ మిల్లర్లు**

**ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు**

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



తొర్రూర్ మే 19 మేజర్ న్యూస్ సూర్య: పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ. అకా ల వర్షాలకు రైతుల ధాన్యం తడవడం వలన. రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి దృష్టికి వచ్చిందని తెలిపినారు. రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలపై ప్రతిపక్షాల విమర్శలను తిట్టుకొట్టారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తడిచిన ధాన్యం వల్ల రైతులను ప్రతిపక్ష పార్టీల నాయకులు ఖండించారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం సహించరాదని పరిచిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ధాన్యం కొనుగోళ్లపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో పాటు పాలకుర్తి నియోజకవర్గం, ఇంచార్జ్ హనుమాండ్ల.. ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మురళి నాయక్

కేసముద్రం, మే 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ గ్రామపంచాయతీ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్నె వెంకన్న కుమారుడు రాజేష్, మధులత వివాహ మహోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న,సముద్రాల మహేష్, కునుకుల రాంబాబు,మాజీ సర్పంచ్ వెంకన్న బాదావత్ సుమన్,సారంగం, సురేందర్,సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల ఔదార్యం

## 50 వేల ఆర్థికసహాయం



గీసుగొండ మే19 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని 1999-2000 ఎస్ఎస్సి బ్యాచ్ కి చెందిన విద్యార్థి మన్నెమ్మ భర్త మూడు సంవత్సరాల క్రితం మరణించారు.వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న తోటి స్నేహితులు అందరు కలిసి 50 వేల రూపాయల ఆర్థికసాయం అందచేసి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో జి.శ్వేత,ఏ .శ్రీలత, వీరగోని భవాని ,ఆసం లింగమూర్తి,ఓ రాజేందర్,తాటికొండ నరేందర్ వై.నరసింహస్వామి,శివప్రసాద్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బాలకిషోర్ రెడ్డి

గీసుగొండ మే19మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన పోలేబోయిన రమ పక్షవాతంతో బాధపడుతుండగా వారి ఆర్థికపరిస్థితి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి ఆధ్వర్యంలో అందచేశారు .కార్యక్రమంలో రాయపురెడ్డి, కనకయ్య, రమేష్, కొమురయ్య, గిరిశెట్టి వీరస్వామి తధితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు తనిఖీలు చేస్తున్న పోలీసులు



వెంకటాపురం నూగూరు మే 19 మేజర్ న్యూస్ సూర్య: మద్యం తాగి వాహనాలు నడపొద్దని వెంకటాపురం మండల ఎస్సై ఆర్ అశోక్ స్పష్టం చేశారు. ఆదివారం వీరభద్రవరం గ్రామ శివారులోపోలీసులతో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలుచేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా పలు వాహనాలను నిలిపి తనిఖీచేశారు. . ఈ సందర్భంగా ఎస్సై ఆర్ అశోక్ మాట్లాడుతూ, ప్రజలు సురక్షిత ప్రయాణాన్నిఆశ్రయించాలని అనవసరంగా మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికా వద్దన్నారు. డ్రంక్అండ్ డ్రైవ్ లో పట్టుబడితే అనవసరంగా కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తుందని, వాహనాలుకూడా సీజ్ అవుతాయని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో శిక్ష మరియు జరిమానా కూడా విధించాల్సివస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



# ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య



### - సిపిఎం నేత నందిపాటి వెంకన్న

### - అబ్బాయిపాలెంలో ఘనంగా నివాళులు

మరిపెడ,మే 19,మేజర్ న్యూస్(సూర్య):పీడిత ప్రజల ఆశాజ్యోతి, దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత నిస్వార్థంగా పార్టీ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప ఆదర్శవంతులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యఅని సిపిఎం నేత నందిపాటి వెంకన్న అన్నారు.ఆదివారం మరిపెడ మండలంలో అబ్బాయిపాలెం,గుండెపూడి,ఎల్లంపేట, తాళ్లఊకల్ ,మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని పలు కేంద్రాలలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం-సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో సిపిఎం మండల కమిటీ నాయకులు నందిపాటి వెంకన్న పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెల్లూరు జిల్లా అలగాను పాడు లో ధనిక కుటుంబంలో జన్మించిన సుందరయ్య పీడత ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోశారని పేర్కొన్నారు. వ్యవసాయ కూలీలకు సన్నా, చిన్నకారు రైతుల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు.దున్నేవాడికి భూమి దక్కాలని,వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు చెల్లించాలని తన సైకిల్ పై దరఖాస్తులన్నీ మూటగట్టుకొని పార్లమెంటు, అసెంబ్లీ చట్టసభలలో ప్రభుత్వంతో పోరాడి పలుజీవోలు సాధించారని తెలిపారు.పిల్లలు ఉంటే సమాజానికి సేవ చేయలేమని భావించిన ఆయన తన భార్య లీలావతికి కుటుంబ నియంత్రణ చేయించి సమాజానికి సేవలు అందించిన గొప్ప ఆదర్శ ప్రాయుడు సుందరయ్య అన్నారు.సుందర రామ్ రెడ్డి కు ఉన్న భూమి ఆయన భాగానికి వచ్చిన 100 ఎకరాల తన సొంత భూమిని పేదలకు పంచిపెట్టి సుందరయ్య అందరయ్యగా మారాడన్నారు.ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటూ చాకలి ఐలమ్మ,దొడ్డి కొమరయ్య,బందగి,రావి నారాయణరెడ్డి,మల్లు స్వరాజ్యం లాంటి నాయకులతో వీర తెలంగాణ పోరాటంలో పనిచేశారన్నారు. కుళ్ళిపోయిన నేటి రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని సుందరయ్య కోరుకున్నారని, సుందరయ్యకు దేశ వ్యాప్తంగా లక్షలాదిమంది అభిమానులను కూడగట్టుకున్న నాయకుడు అన్నారు.దళితుల ఇళ్లల్లో ఉంటూ వారి జీవన స్థితిగతులను అధ్యయనం చేసి వారి హక్కుల కోసం పాదయాత్ర చేశారని పేర్కొన్నారు.

అలాంటి మహనీయుని బాటలో నేటి యువతరం ప్రయాణించాలని వెంకన్న కోరారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మండల అధ్యక్షులు బండా వీరస్వామి,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జినక చిన్న ఉపేందర్, రాజు, సిపిఎం సిఐటియు ఎర్ర వెంకన్న, కామిడ్ల వెంకన్న, జినక రామ్మూర్తి, జామ్మూర్తి, బాష్పంగు వీరన్న, ఎడెల్లి అశోక్, తీగల పూలమ్మ, జిన్న సోమయ్య, ఉపేంద్ర, తీగల యాకయ్య, జిన్న రవి, తదితరులు ఉన్నారు.

# కబ్జాకు గురవుతున్న ఎల్లమ్మ గుడి స్థలం

### కబ్జాదారుల నుండి కాపాడాలని అధికారులకు గ్రామ ప్రజల విన్నపం

రఘునాథపల్లి మే 19 మేజర్ న్యూస్ సూర్య:- రఘునాథపల్లి బస్టాండ్ లో గల రేణుక ఎల్లమ్మ గుడి మరియు ఆవరణలో గల స్థలం గ్రామ ప్రజలకు చెందింది గ్రామ ప్రజల మనోభావాలు మరియు భక్తి భావం కలగలుపుకొని రేణుకా ఎల్లమ్మ దేవాలయం ఇక్కడ కొలువైంది . దేవాలయం ఆనుకొని ఉన్న ప్రదేశంలో గ్రామ ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు గ్రామపంచాయతీ మరియు బాలవికాస సంస్థ ప్రోత్సాహంతో నీటి శుద్ధి యంత్రము (వాటర్ ప్లాంట్) ను ప్రజలందరి సహకారంతో ఏర్పరచుకున్నారు. గుడి, వాటర్ ప్లాంట్ పోను మిగతా స్థలంలో గ్రామ ప్రజలైన నిరుపేద కుటుంబాలు జీవనోపాధి కొరకు తోపుడుబండ్లతో వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. కొంతకాలం క్రితం అధికార పార్టీ అండతో అట్టి స్థలాన్ని కబ్జా చేయడానికి కొంతమంది వ్యక్తులు యత్నించారు. గ్రామ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కబ్జాను అడ్డుకున్నారు. కానీ కంచె చేను మేసిన విధంగా కొంతమంది జీవనోపాధి పేరిట అక్కడ స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని కబ్జా కోరుల సహాయంతో ఆ స్థలాన్ని కాజేయాలని చూస్తున్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం వెలసిన రేణుక ఎల్లమ్మ దేవాలయం జాతీయ రహదారి వెడల్పులో భాగంగా పక్కకు జరగగా జాతీయ రహదారి నిర్వహణ సంస్థ ప్రభుత్వం వారు నష్టపరిహారం కింద సుమారు 39 లక్షల రూపాయలు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం కమిటీ కి డిపాజిట్ చేయడం జరిగింది. గుడి నిర్మాణం అనంతరం పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పండుగ చేసుకోవడం జరిగింది. పండుగ జరిగే సమయంలో గుడి చుట్టూ ఉన్న చిరు వ్యాపారులు ఖాళీ చేసి పండుగ అనంతరం తిరిగి ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీ. కానీ అందుకు విరుద్ధంగా మే 2,3,4 తారీఖులలో జరిగిన పండుగకు స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్న కొంతమంది చిరు వ్యాపారులు కబ్జా కోరుల సహాయంతో ఖాళీ చేయకుండా గ్రామ పండుగకు అంతరాయం కలిగించారు. అదే కాకుండా గుడి కమిటీ సభ్యులకు కోర్టు నుండి నోటీసులు పంపుతూ అసలు ఇక్కడ దేవాలయమే లేదని కొంతమంది వ్యక్తులు ఇక్కడ దేవాలయాన్ని సృష్టించారని నోటీసులలో పేర్కొన్నారు. అసలు ఏ ఆధారంతో వారు ఇక్కడ స్థిర నివాసం



ఏర్పరచుకొని నోటీసులు పంపుతున్నారు అని ప్రజలు మండిపడుతున్నారు. గతంలో దేవాదాయ శాఖకు సంబంధించిన ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే వేలంవేయగా గ్రామ ప్రజలందరూ అడ్డుకొని వేలాన్ని నిలిపివేసి స్థలాన్ని కాపాడారు. అలాంటిది కబ్జాకోరుల నుండి భూమిని కాపాడుకోలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి దేవాదాయ, గ్రామ రేణుక ఎల్లమ్మ గుడి స్థలాన్ని కబ్జాకోరుల నుండి కాపాడి మతసామరస్యాన్ని కొనసాగించాలని యధావిధిగా పండుగ సమయాలలో ఖాళీ చేస్తూ అనంతరం వారు వ్యాపారం చేసుకోవచ్చని అదేవిధంగా దూప దీప నైవేద్యాలకు వారు కొంత రుసుము చెల్లిస్తూ యదా స్థానాలలో కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనుటకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ టౌన్, మే 19, మేజర్ న్యూస్: వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలికి మే 27 న జరుగనున్న ఉపఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను వరంగల్ ములుగు రోడ్ లోని లాల్ బహదూర్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 21 నుండి 24 తేదీ వరకు ఉదయం 9.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించే ఈ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కోచింగ్ సెంటర్లు

### ఇష్టారాజ్యంగా ఫీజుల వసూలు
### అరకొర జీతాలతో ఉపాధ్యాయులు
### విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటం
### ధనార్జన ధ్యేయంగా శిక్షణ తరగతులు
### అదికారుల చర్యలు ఏవి..?

కాజీపేట, మే 19, సూర్య న్యూస్: జిల్లా వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు కొచింగ్ సెంటర్లపై అధికారుల దృష్టి పడకపోవడం ఆశ్చ ర్యంగా ఉంది.జిల్లా కేంద్రంలో నడుస్తున్న కోచింగ్ సెంటర్లలో వేసవి సెలవుల్లో గురుకుల నవోదయ, వివిధ పరీక్షలకు కోచింగ్ పేరుతో కొన్ని కోచింగ్ సెంటర్లు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాయి.వీటిలో కొన్ని కోచింగ్ సెంటర్లు ప్రైవేటుగా వసతి గృహాలు కూడా నడుపుతున్నాయి. ఈ కోచింగ్ సెంటర్లలో ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాలలను నిర్వహిస్తున్న రీతిలో నడుపుతున్నాయి. ఫీజులు సైతం ఈష్టారీతిలో వసూలు చేస్తున్నాయి. ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజలు బయటికి రావద్దని జిల్లా అధికారులు చేసిన సూచనలను సైతం పట్టించుకోకుండా విద్యార్థుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ధనార్జనే ధ్యేయంగా సమయపాలన లేకుండా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కొన్ని కోచింగ్ సెంటర్లు గతంలో జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మక్కయి విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకున్నా కోచింగ్ సెంటర్లో కోచింగ్ ఒకవైపు నడిపిస్తూ మరోవైపు విద్యా సంవత్సరం కూడా పూర్తి చేసినట్లు సర్టిఫికెట్లు ఇస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తున్న ప్రైవేటు వసతి గృహాల యజమానులతో అధికారులు కుమ్మక్కై తూతూ తనిఖీలు చేస్తున్నారా..?, కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న యజమానులు విద్యార్థులకు ఇచ్చే శిక్షణ సమయంపైన, విద్యార్థుల నుండి వసూలు చేస్తున్న ఫీజులపైన,శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనాల పైన,శిక్షణ కేంద్రాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపైన, శిక్షణ కేంద్రాలు ఎవరి అనుమతి తీసుకొని ప్రైవేటుగా వసతిగృహాలు నిర్వహిస్తున్నాయి అనే అంశాలపై విద్యాశాఖ అధికారులు సమగ్ర దర్యాప్తు చేస్తే ప్రైవేట్ యజమానులు,కోచింగ్ సెంటర్ ల బాగోతం బయటపడుతుంది.విద్యా సంవత్సరం నడుస్తున్న సందర్భంగానే నిరంతర తరగతుల పేరుతో ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు తీవ్ర మానసిక సంఘర్షణకు గురవుతుంటారు, అటువంటిది వేసవిలో సైతం తరగతులు నిర్వహించడం అంటే విద్యార్థులను శారీరక మానసిక ఒత్తిడికి గురి చేయడమే. జిల్లా కేంద్రం, వివిధ మండలాల్లో ఎక్కడెక్కడ కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారో సమగ్ర దర్యాప్తు చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రాల యజమానులపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుచున్నారు.



## తనిష్క్ జువెలర్స్‌లో మాతృ దినోత్సవ వేడుకలు

హనుమకొండ టౌన్, మే19, మేజర్ న్యూస్: ప్రపంచ మహిళది నోత్సవ వేడుకలు హనుమకొండ అంబేద్కర్ స్టాచ్ సర్కిల్ లోని తనిష్క్ జువెలర్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో తని ష్క్ కస్టమర్స్ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ అనురాధ, ఫేమస్ కాస్మోటాలజి నిపుణులు డాక్టర్ రాధిక పాల్గొన్నారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి తనిష్క్ ప్రత్యేకతలను స్టోర్ బాధ్యులు వివరించారు. స్టోర్ బాధ్యులు కస్టమర్లను సాదరంగా ఆహ్వానించారు.వేడుకల్లో భాగంగా సంయుక్తంగా కేక్ కట్ చేసి ఎంటర్టైన్మెంట్ గేమ్స్ నిర్వహించారు . చివరగా అతిథులు ఆహుతులు మాతృ దినోత్సవం గూర్చి అమ్మ గురించి మాట్లాడారు. డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పిల్లలు తల్లి దగ్గర నుండే అన్ని నేర్చుకుంటారు కాబట్టి తల్లులు ఫిట్నెస్ పెంపొందించుకోవాలని అన్నారు, డాక్టర్ రాధిక మాట్లాడుతూ తల్లులు అని డీలా పడవద్దని ఎప్పుడు గౌరవ ప్రదంగా సాంప్రదాయ దుస్తుల్లో ఉండాలని దంతావధానం రోజుకు రెండు పర్యాయాలు చేసుకోవాలని, ప్రతీ పుట్టినరోజు మాత్రం ఇతర వేడుకలతో పాటుగా హెల్త్ చెక్ అప్ చేసుకోవడం మరువద్దని అన్నారు. ఈ సందర్భంగా తనిష్క్ బాధ్యులు విజేతలకు, అతిధిలకు జ్ఞాపికలు అందజేశారు. తనిష్క్ జువెలర్స్ లో డైమండ్ ప్రత్యేకతలను డైమండ్ అవేర్నెస్ ప్రోగ్రాం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తనిష్క్ జ్యువెలర్స్ స్టోర్స్ స్టాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య
### యువత కు ఆదర్శప్రాయుడు తీన్మార్ మల్లన్న
### మానుకోట జిల్లా పట్టభద్రుల ఉప ఎన్నిక ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం,మే 19,మేజర్ న్యూస్ (సూర్య): ఇల్లందు నియోజకవర్గంలో ఇల్లందు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు డానియల్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ జిల్లా పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్ లు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. ఎలాంటి పదవులు లేనప్పుడే ప్రజాసంక్షేమం కోసం ప్రజల తరపున మాట్లాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని ,గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన వాటిని తట్టుకొని ప్రజల పక్షాన నిలిచిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అలాంటి వ్యక్తిని మనం శాసనమండలికి పంపించినట్లయితే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా మానుకోట జిల్లా పట్టబద్రుల ఉప ఎన్నిక జిల్లా ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల పక్షాన ముఖ్యంగా గ్రాడ్యుయేట్స్ తరపున నిరుద్యోగుల సమస్యలపై పోరాడే మనిషి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని అన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన తట్టుకొని నిలబడి ప్రజల కొరకు ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి అని, ఎంతోమంది పేద విద్యార్థులకు కొండంత అండగా ఉండి తన స్వంత డబ్బులతో ఉచిత కోచింగ్ సెంటర్స్ పెట్టి ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలబడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న ను మనం ఎమ్మెల్సీ గా గెలిపించుకుంటే పట్టభద్రులకు ప్రజలకు ఎంతో న్యాయం జరుగుతుందని అన్నారు. తీన్మార్ మల్లన్న దేశంలోనే ఏ రాజకీయ నాయకుడు తీసుకోలేని ఒక గొప్ప నిస్వార్ధ చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని తనకు ఉన్నటువంటి 2 కోట్ల ఆస్తిని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేపించి తన పదవి మీద తానే రైట్ టు రీకాల్ పెట్టుకొని ఒక కొత్త రాజకీయ ఒరవడికి తెరలేపిన ఒక అవినీతి రహిత రాజకీయ ఉద్యమ కారుడు అయిన తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా గేలిపించుకుంటే చట్టసభల్లో అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగడమే కాకుండా వచ్చే భావితరాల రాజకీయాలకు బాట వేసే నాయకున్ని మనము గెలిపించుకున్నట్టు ఉంటుంది అని కోరారు. తీన్మార్ మల్లన్న లాంటి నిస్వార్ధమైన వ్యక్తి డబ్బు పై ఎలాంటి వ్యామోహం లేని వాడిని గ్రాడ్యుయేట్స్ సోదరలు వారి మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, రమేష్ గౌడ్, విద్యాసాగర్, వెంకన్న, సత్యనారాయణ, నాగిరెడ్డి, వరలక్ష్మి , రామచందర్ పార్టీ కార్యదర్శులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్ సిపి చిత్రపటానికి క్షీరాభిషేకం

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 19, మేజర్ న్యూస్: భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు వచ్చిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేసిన వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా చిత్రపటానికి ఆదివారం వరంగల్ హరిహర ఎస్టేట్ యజమానులు క్షీరాభిషేకం చేశారు. 15 సంవత్సరాల క్రితం కూడా లే అవుట్ చేసిన సర్వే నెంబర్ 158 భూమిలో దౌర్జన్యంగా చొరబడి, నిర్మాణాలను, ప్రహరీలను, హద్దురాళ్ళను ధ్వంసం చేశారని, భూ కబ్జాదారులపై చట్టపరంగా శిక్షపడేలా చేసిన సిపికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలుపుతూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

## ఇల్లంద లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వద్దన్నపేట, మే 19, మేజర్ న్యూస్: వర్ధన్నపేట మండలం ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. అలనాటి గుర్తుగా గురువులతో కలసి విద్యార్థులు పాఠశాలలో మొక్కలునాటారు. 75 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్న కార్యక్రమంలో పాల్గొన్న బ్యాచ్ మేట్స్ చదువుకునే రోజులను గుర్తుచేసుకుని గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆద్యంతం చిన్ననాటి స్మృతులను నెమరువేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యయుడు జయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, రవికుమార్, శ్రీహరి, శ్రీనివాస్, సూర్యనారాయణ, రమేష్ బాబు, కత్తి కుమారస్వామి, లక్ష్మినారాయణ, పూర్వ విద్యార్థులు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, బీఆర్ఎస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, ప్రముఖ యోగా గురు పోషాల శ్రీనివాస్, శ్రీపాద రాము, నూక శ్రీధర్, కుమ్మం శోభన్ బాబు, ఉపెందర్, నాగరాజు, వేణు, విద్యాసాగర్, వేణు, రాజు, సారంగపాణి, సురేష్, లావణ్య, దీప, లలిత, జీవనజ్యోతి, సునీత, రజిత. తదితరులు పాల్గొన్నారు.



## ఈ ప్రాంత బిడ్డను ఆశీర్వదించండి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భీమా నాయక్



డోర్నకల్ మే 19 మేజర్ న్యూస్ (సూర్య): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ ఎన్నికల స్వతంత్ర అభ్యర్థి భీమా నాయక్ మండల కేంద్రము లో పట్టభద్రుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నేను ఈ నియోజకవర్గ గిరిజన బిడ్డను మీకు అందుబాటులో ఉండే వ్యక్తిని మీ సమస్యలపై పోరాడే మీ బిడ్డను ఈ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మీరు గెలిపించి శాసనమండలికి పంపితే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 4000 ఇచ్చేంతవరకు రాజ్యం రాజీలేని పోరాటం చేస్తాన ని, జీవో నెంబర్ 46 రద్దు చేసేంత వరకు నిరాహార దీక్ష చేస్తానని,నాకు వచ్చే జీతం మొత్తం కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకుంటున్న నిరుపేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ కోసం ఖర్చు చేస్తానని,ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పోరాటం చేస్తా,అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలని కొట్లాడుతా..ఉపాధ్యాయులకు జారీ చేసిన జీవో నంబర్ 317 రద్దు కొరకు పోరాటం చేస్తానని,ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల కొరకు దీక్షలు నిర్వహిస్తానని, గెలిపించినా – ఓడించిన ఈ డిమాండ్లపై నిరంతరం ఉద్యమిస్తానని దయచేసి పట్టభద్రులు ఆలోచన చేయలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

రఘునాథపల్లి మే 19 మేజర్ న్యూస్ సూర్య: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మండల గూడెం కు చెందిన ఇసుక ట్రాక్టర్ ను ఆదివారం పోలీసులు సీజ్ చేసారు. ట్రాక్టర్ డ్రైవర్లు పర్ష రాజశేఖర్, గట్టయ్యలను అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు.




## శాయంపేట ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా

### అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తా

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



శాయంపేట, మే 19, మేజర్ న్యూస్: శాయంపేటలో ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణ రావు అన్నారు. ఆదివారం శాయంపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రెస్‌క్లబ్‌ను ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనా రాయణ రావు మాట్లాడుతూ జర్నలి స్టుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూ(ఐజేయు) రాష్ట్ర కార్య దర్శి గాడెపెల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కంకణాల సంతోష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటి విద్యాసాగర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాం రాంచందర్, హనుమకొండ జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. వేణుమాధవరావు, హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు ఓదెలు,తాళ్ల రవి కుమార ల తో పాటు మాజీ ఎంపిపి బాసాని చంద్ర ప్రకాష్, కందకట్ల రవి, చిందం రవి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, అబ్బు ప్రకాశ్రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ కొమురయ్య, పాత్రికే యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి సిపిఎం పార్టీలోకి భారీ చేరికలు



## సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల నిర్మిద్దాం

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య

హనుమకొండ టౌన్, మే19, మేజర్ న్యూస్: బిఆర్ఎస్ పార్టీ నుండి సిపిఎం పార్టీలోకి కారు ఉపేందర్, బోట్ల కుమారస్వామి, రామంచ సారంగపాణి ఆధ్వర్యంలో న్యూ శాయంపేటలోని సుర్జీత్ నగర్, పెద్దమ్మ గడ్డలోని జ్యోతిబస్ నగర్ కాలనీకి చెందిన 200 మంది సిపిఎంలో చేరారు. వీరందరికీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు జి. నాగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు సిపిఎం కండువా కప్పి ఆహ్వానించారు. ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అధ్యక్షతన సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా చేరికల సభ నిర్వహించారు. ఈ సభకి ముఖ్య అతిథులుగా జి నాగయ్య, పోతినేని సుదర్శన్ రావులు పాల్గొని మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన సుంద రయ్య జీవితం మొత్తం పేదలు కష్టజీవుల రాజ్యం కోసం పరితపించారని అన్నారు. అలాంటి మహానేత వర్ధంతి సందర్భంగా పార్టీలోకి చేరడం అభినందనీయమని తెలిపారు. ఆయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను కమ్యూనిస్టు పార్టీని బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. గత పాలక పార్టీల ప్రలోభాలకు తలొగ్గి సిపిఎం వీడి బిఆర్ఎస్ లోకి వెళ్లారు గత ఏడు సంవత్సరాలుగా పేదలకు పట్టాలు, నివాస స్థలంలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో సిపిఎం అయితేనే పట్టాలు ఇతర సౌకర్యాల కోసం పోరాడుతుందని నమ్మి పార్టీలోకి రావడం ఆ సమస్య పరిష్కారం కోసం సిపిఎం పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. సిపిఎం తప్ప ఏ పార్టీ కూడా పేదలకు ఇంటి స్థలం ఇచ్చిన పాపాన పోలేదని వారన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీలో చేరిన సుర్జీత్ నగర్, జ్యోతిబస్ నగర్ వాసులు ఇనుముల వనమాల, గజవెల్లి మొగిలి, దార్న ప్రభాకర్, లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకన్న, జేజలు, మయూరి, కేతమ్మ, రజిత, యాకయ్య, కన్నూరి శ్రీనివాస్, కళ, విమల, సురేందర్, శ్రీనివాస్, వేల్పుల బిక్షపతి తో పాటు 200 మంది చేరారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, ఎం చుక్కయ్య, టి ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, జి రాములు, మంద సంపత్, దీప పాల్గొన్నారు.